# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

శనివారం SATURDAY 2.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 147 ‖ వెల (Price) రూ.6.50 | కార్తీక మాసం ప్రారంభం

శనివారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 5-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి రాత్రి 8-22 వరకు. నక్షత్రం: విశాఖ తెల్లవారుజాము 5-58 వరకు. వర్జ్యం: ఉదయం 9-42 నుంచి ఉదయం 11-28 వరకు. రాహుకాలం: ఉదయం 9-07 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-15 నుంచి ఉదయం 7-47 వరకు. అమృతకాలం: రాత్రి 8-16 నుంచి రాత్రి 10-02 వరకు. బలి పాడ్యమి. ఆకాశ దీపం ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## తాగుడులో మనమే ఫస్ట్



- అత్యధికంగా వెచ్చిస్తున్న తెలంగాణ
- సగటున ఏడాది ఖర్చు రూ.1,623
- 2,3 స్థానాల్లో ఆంధ్రప్రదేశ్, పంజాబ్
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ సర్వే వెల్లడి

› 6

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# గ్యారెంటీలతో దివాలానే!

## రాష్ట్ర బడ్జెట్‌కు లోబడే హామీలను ప్రకటించాలి
## లేకుంటే భవిష్యత్తు తరాలు నష్టపోతయ్: ఖర్గే

'కర్ణాటకను చూసి మహారాష్ట్రలో 5 గ్యారెంటీలు ప్రకటించాం. ఇప్పుడు కర్ణాటకలో ఫ్రీబస్‌ను నిలిపేస్తున్నారు. అందుకే చెప్తున్న! బడ్జెట్ ఆధారంగా గ్యారెంటీలు ప్రకటించండి. లేదంటే రాష్ట్రాలు దివాలా తీస్తాయి. -ఖర్గే



బెంగళూరులో పీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. చిత్రంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ › 7

- కర్ణాటకను చూసే మహారాష్ట్రలో 5 గ్యారెంటీలిచ్చాం
- ఇప్పుడు కర్ణాటకలోనే గ్యారెంటీలకు కోతలా?
- రోడ్లు వేసేందుకు కూడా నిధులు లేకపోతే ముందుకెట్ల?
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు
- ఉచిత బస్సు రద్దుపై డీకే ప్రకటనను తప్పుబట్టిన నేత

### అలవికాని హామీలతో ధోకా



ఖర్గే వ్యాఖ్యలతో కాంగ్రెస్ నైజం బయటపడింది
రుణమాఫీ అని తెలంగాణ రైతుకు మోసం: మోదీ



### కార్యకర్తల ఆకాంక్ష మేరకు త్వరలో పాదయాత్ర

- తెలంగాణకు శాపంలా రేవంత్‌రెడ్డి పాలన
- ప్రజల పక్షాన నిలబడటమే బీఆర్‌ఎస్ లక్ష్యం
- కేసీఆర్ దిశానిర్దేశమే పార్టీని నడిపిస్తున్నది
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది గడువిచ్చినం › 2
- 2025లో కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు: కేటీఆర్

- ఈ సంగతి ఇప్పుడు తెలిసిందా?

## ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి


ఖర్గేజీ.. గ్యారెంటీలతో మొదటికే మోసమని ఇప్పుడర్థమైందా?
గాలి హామీలిస్తే ఆర్థిక సంక్షోభమేనని ఇప్పుడు బోధపడిందా?
తెలంగాణలో తప్పు చేస్తున్నప్పుడు గుర్తు రాలేదు ఎందుకు?
ఒక్క ఏడాదిలోనే రాష్ట్రానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది
ఈ పతనం నుంచి కోలుకోవడం ఇక అసాధ్యమే: కేటీఆర్

*అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ఆడిన గ్యారెంటీల గారడీతో తెలంగాణ ఏడాదిలోనే ఆగమైంది.. ప్రజలను నమ్మించి నయవంచన చేసినందుకు కాంగ్రెస్ పార్టీ 4 కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.- కేటీఆర్*

హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గాలిమాటల గ్యారెంటీలతో మొదటికే మోసం వస్తుందన్న విషయం కాంగ్రెస్ నేతలకు ఇప్పుడు అర్థమయిందా? అంటూ దుయ్యబట్టారు. గ్యారెంటీల మాటున తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసం క్షమించలేనిదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు కర్ణాటక › 2వ పేజీలో

# హల్‌చల్.. ఆపై గప్‌చుప్

## 'బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్' కథనంతో సంచలనం
## రెండ్రోజులపాటు పోలీస్, రెవెన్యూ శాఖల హడావుడి




- ప్రవీణ్‌రెడ్డి ఎవరు? అతుల్యం హోమ్స్ ఎవరిది?.. అధికారులు, నేతల ఆరా!
- నమస్తే తెలంగాణ కథనంపై విచారణ చేపట్టాలని కోరిన భువనగిరి ఎంపీ
- లావణి పట్టాలు కావడంతో రెవెన్యూశాఖ అలర్ట్
- విచారణ కోసం పోలీసులకు బాలాపూర్ తహసీల్దార్ ఫిర్యాదు
- తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదంటున్న పోలీసులు
- చివరికి ప్రవీణ్‌రెడ్డిని కనీసం విచారించని యంత్రాంగం

'నమస్తే' కథనంపై గురువారం హడావుడి చేసిన కాంగ్రెస్ నేతలు, అధికారులు శుక్రవారం ఎందుకు గప్‌చుప్ అయ్యారు?

*నిజంగా కథనంపై విచారణ చేసి ఒప్పందాలు జరిగింది వాస్తవమా, కాదా తేల్చాల్సిన బాధ్యత అధికారులపై లేదా?*

*తాను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానన్న ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయలేదు?*

***లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానంటూ బాలాపూర్ తహసీల్దార్ చెప్తుంటే.. ఫిర్యాదు అందలేదని పోలీసులు ఎందుకంటున్నారు?***

***ప్రవీణ్‌రెడ్డి ఎవరు? అని గంటల తరబడి ఆరా తీసిన పోలీసులకు అతడి ఆచూకీ లభించ లేదా? రైతులతో చేసుకున్న అగ్రిమెంట్ కాపీలోనే అతని చిరునామా, ఆధార్ నంబరు కూడా ఉంది. మరి పోలీసులు దాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు?***

*నిజంగా బిగ్ బ్రదర్స్ ప్రమేయం లేకుంటే నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?*

(స్పెషల్ టాస్క్‌బ్యూరో)
అతుల్యం హోమ్స్ ఎవరిది?
అసలు ప్రవీణ్‌రెడ్డి ఎవరు?

'బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్' శీర్షికన 'నమస్తే తెలంగాణ' గురువారం ప్రచురించిన కథనంతో పోలీసు, రెవెన్యూ శాఖలతోపాటు కాంగ్రెస్ నేతలు జవాబు కోసం శోధించిన ప్రశ్నలవి! ఓ సాధారణ వ్యక్తి ఈ ప్రశ్నలకు సమాధానం కనుక్కోవడం కష్టం.. కానీ ఏకంగా ప్రభుత్వ శాఖలతోపాటు అధికార పార్టీ నేతలు సైతం రంగంలోకి దిగి అనేక మార్గాల్లో సమాధానాన్ని వెతికారు. ఇంతకీ జవాబు దొరికిందా? అంటే ఊదు కాలింది లేదు! పీరు లేచిందీ లేదు! చివరకు అధికార పార్టీ ఎంపీ సైతం కథనంపై విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరినా రెండు రోజుల హైడ్రామా తర్వాత లావణి పట్టా భూముల కొనుగోలుపై విచారణ చేయాలని పోలీసులకు రెండు రోజుల కిందటే ఫిర్యాదు చేశామని తహసీల్దార్ చెప్తుంటే, అసలు తమకు ఫిర్యాదే అందలేదని పోలీసులు కొట్టి పారేస్తున్నారు. తీవ్ర సంచలనం సృష్టించిన 'నమస్తే' కథనంపై ఆదిలో హడావుడి చేసిన అధికారులు ఇప్పుడు గప్‌చుప్ అయ్యారు. అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఒంటి కాలుమీద లేచిన అధికార పార్టీ నేతలు విచారణకే డిమాండ్ › 3వ పేజీలో



బెటాలియన్ కానిస్టేబుళ్లు, హోంగార్డుల ఆందోళనలతోపాటు వివిధ వర్గాల నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం సచివాలయంలో భద్రతను మార్చింది. శుక్రవారం సెక్రటేరియట్ భద్రతా విధుల్లో చేరిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) సిబ్బంది

# పోలీస్ రాజ్యం!

## నిర్బంధం దిశగా తెలంగాణ.. 20 జిల్లాల్లో పోలీస్ యాక్ట్ అమలు

- ఇప్పటికే హైదరాబాద్‌లో 163 సెక్షన్ విధింపు
- సచివాలయ భద్రతను మార్చిన రేవంత్ సర్కార్
- 11 నెలల కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యతిరేకత
- పోలీసులతో నిరసనల అణచివేతకు యత్నం

హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తెలంగాణను నిర్బంధంలోకి నెడుతున్నది. అధికారంలోకి రాగానే ప్రజాభవన్ వద్ద కంచెలు కూల్చి, ఇకపై ఆంక్షలు ఉండవంటూ హడావుడి చేసిన ప్రభుత్వం.. 11 నెలల తర్వాత తన అసలు రంగును బయటపెట్టింది. తమ అసమర్థ పాలనను, › 5వ పేజీలో

### హోంగార్డుల చలో హైదరాబాద్

నేడు ఇందిరాపార్కు వద్ద నిరసన
ఆందోళనను అడ్డుకునేందుకు ఆంక్షలు
అయినా పోరాడుతాం: యూనియన్లు
› 5

### సేమ్ మార్కులొస్తే 'సబ్జెక్ట్' ర్యాంక్

జేఈఈ టై-బ్రేకర్ నిబంధనల్లో మార్పు › 8
ఎన్టీఏ వెబ్‌సైట్ పేరు మార్పు

### 5న ఆటో డ్రైవర్ల మహా ధర్నా

సర్కారు ఎన్ని ఆంక్షలు పెట్టినా జరిపి తీరుతాం › 5
ఆటో జేఏసీ స్పష్టీకరణ


### వాణిజ్య సిలిండర్‌పై రూ.62 పెంపు

4 నెలల్లో రూ.156 వడ్డింపు › 7

# మంత్రి గారి కంపెనీ కోసం..

## అంచనాలు పెంచి కాంట్రాక్టు కట్టబెట్టేలా గ్లోబల్ టెండర్లకు ప్లాన్

- ఓ మంత్రి కంపెనీకి మేలు చేసేలా టెండర్లకు రూపకల్పన
- ఏపీలో తిరస్కరించిన కంపెనీకి ఇక్కడ కాంట్రాక్టు కట్టబెట్టే స్కెచ్
- అంచనాలు పెంచి 400 కోట్లు కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు
- గ్లోబల్ టెండర్లను వ్యతిరేకిస్తున్న తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు



హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారులో దోపిడీ పాలన యథేచ్ఛగా సాగుతున్నది. ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ప్రజాధనాన్ని అనుయాయులకు అప్పనంగా దోచిపెట్టేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో అడ్డగోలు విధానాలను ప్రభుత్వ పెద్దలు తెరపైకి తీసుకొస్తున్నారు. తాజాగా విద్యుత్తు శాఖలోనూ ఓ భారీ కుంభకోణానికి నాంది పలికారు. స్వయంగా ఓ మంత్రికి చెందిన కంపెనీకే భారీ టెండర్‌ను కట్టబెట్టేలా మునుపెన్నడూ లేని వింత విధానం తీసుకొచ్చారు. అదే విద్యుత్తు శాఖలో గ్లోబల్ టెండర్ల ప్రక్రియ. ప్రభుత్వ పెద్దలకు › 6వ పేజీలో



### ఓవరాక్షన్ వద్దు!

మంత్రి పొంగులేటిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం
బాధ్యతారహిత ప్రకటనలపై నిలదీసిన ఢిల్లీ దూత! › 6

### తుస్సు బాంబులే!

పేలని పొంగులేటి పొలిటికల్ బాంబులు!
సోషల్ మీడియాలో పేలుతున్న జోకులు



## తెలంగాణ విలువ పెంచింది కేసీఆరే

- కేసీఆర్ అంటే ఇష్టం.. ఆయన పాలన బాగుండేది
- పదేండ్లలో రాష్ట్రం విలువను పదిరెట్లు పెంచి చూపారు
- పర్మిషన్లున్నా హైడ్రా ఇండ్లు కూల్చివేయడం అన్యాయం
- బడ్జెట్ 3 లక్షల కోట్లుంటే.. మూసీకి లక్షన్నర కోట్లా?
- టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 1(నమస్తే తెలంగాణ): 'నాకు వ్యక్తిగతంగా కేసీఆర్ అంటే చాలా ఇష్టం. ఆయనను కలిసింది రెండు, మూడుసార్లు మాత్రమే. ఆయన పాలన బాగుండేది. కేసీఆర్ పదేండ్లలో తెలంగాణ విలువను పది రెట్లు పెంచి చూపించారు' అని టీడీపీకి చెందిన ఆంధ్రప్రదేశ్‌లోని ఉండి › 5వ పేజీలో

## త్వరలో రాష్ట్రానికి కొత్త సీఎం!

జూలై- డిసెంబర్ మధ్య నియమించే అవకాశం
ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మర కసరత్తు
బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి హాట్ కామెంట్స్



హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తున్నదని, వచ్చే ఏడాది జూన్-డిసెంబర్ మధ్య రాష్ట్రానికి కొత్త సీఎంను నియమించే అవకాశం ఉందని చెప్పారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం ఢిల్లీకి 7 సార్లు › 6వ పేజీలో






## ఆరుగాలం కష్టం నీటి పాలు

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- వివిధ జిల్లాల్లో వర్షాలకు నేలవాలిన వరి
- వడ్ల కాంటాల్లో యంత్రాంగం జాప్యం
- అపారనష్టంతో ఆందోళనలో రైతులు › 10



## హైకోర్టు ఆదేశాలు మాకు అందలేదు

రాజకీయాలకు అతీతంగా బీసీ కమిషన్
రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ › 2

### హైకోర్టు చెప్పినా డోన్ట్‌కేర్?

యథావిధిగా బీసీ కమిషన్ పర్యటనలు



## బాలికపై గ్యాంగ్‌రేప్

8వ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడి › 3
నిందితుల్లో ముగ్గురు మేజర్లు, ఇద్దరు మైనర్లు
వికారాబాద్ జిల్లాలో ఘటన.. ఐదుగురిపై పోక్సో

### మహిళపై కాంగ్రెస్ నేత లైంగికదాడి

నల్లగొండలో బాధితురాలి ఆత్మహత్యాయత్నం